# తెలుగు తమ్ముళ్లే ఇసుకాసురులు..!

**(తరువాయి)** ఇసుకను తవ్వితీసి అమ్ముకునే హక్కును అప్పట్లో చంద్రబాబు అమలు చేసిన సంగతిని తిక్కారెడ్డి మరిచిపోయారన్నారు.. ఉచితంగా ఇసుకంటూ ప్రకటించినప్పటికీ రాష్ట్రంలో ఏ ఒక్కరికి ఇసుక ఉచితంగా అందేది కాదని, అలాగని ప్రభుత్వానికి ఇసుక ద్వారా ఎలాంటి ఆదాయం వచ్చేది కాదన్నారు.. పైగా నదీ గర్భాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తవ్వి తరలించడంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వుల మేరకు ప్రభుత్వం అపరాధ రుసుంను చెల్లి ంచిన విషయం తెలియదా అని ఎద్దేవచేసారు..ఇతరులను విమర్శించే ముందు తాను ఆత్మ విమర్శ చేసుకుని నిజానిజాలు మాట్లాడాలన్నారు. తమ నాయకుడు, మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డిపై ఆరోపణలు గుప్పించడం మాని గతంలో మీ పార్టీకి చెందిన వారు ఇసుకను ఏ విధంగా దోచుకుని కోట్లు గడించారో ముందు తెలుసుకోవాలన్నారు.. నోరుందికదని ఇష్టారాజ్యంగా విమర్శించడం రాజకీయాల్లో సరికాదన్నారు.. రీచ్‌లలో ఇసుక అన్యాక్రాంతం అవుతుంటే జగన్ అధికారంలోకి రాగానే ఇసుక అక్రమ వ్యాపారానికి అడ్డుకట్టవేశారన్నారు.. ముందుగా ప్రభుత్వ రంగ సంస్థ ద్వారా ఇసుక విక్రయాలు చేపట్టిన అనంతరం ఓ ఏజెన్సీకి ఇసుక తవ్వి అమ్ముకునే హక్కులు కల్పించారని తెలిపారు.. దీని వల్ల ప్రభుత్వానికి ఏటా కోట్లాది రూపాయలు ఆదాయం సమకూరుతోందన్నారు.. ఈ నిధులన్నింటిని తమ ప్రభుత్వం వివిధ ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుకు వినియోగిస్తుందన్నారు.. అయితే చంద్రబాబు హయాంలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి ఏటా వందకోట్లు కూడా రాలేదన్నారు. కానీ ఇసుక విక్రయాల్లో ఆ పార్టీకి చెందిన అప్పటి నాయకులు వందల కోట్లకు అధిపతులయ్యారన్నారు. ఇలా తవ్వుకుంటూ పోతే టిడిపీ హయాంలో జరిగిన ఇసుక అక్రమాలు వేల సంఖ్యలో బట్టబయలవుతాయన్నారు.. మీరు మీ సోదరులు గతంలో నీరు చెట్టు కింద నిధులు దోచుకున్న సంగతి అందరికి తెలుసునన్నారు.. మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డికి ఏలాంటి అవినీతి మచ్చ లేని నాయకుడుగా మూడుసార్లు గెలిచాడని, తనకు ప్రజల్లో ఉన్న అభిమానంతో నాలుగోసారి కూడా ఎంఎల్ఎగా గెలిచి రాష్ట్ర మంత్రి అవుతాడన్నారు. విమర్శలు చేసేముందు రికార్డులను పరిశీలించుకోవలన్నారు.. లేదా సరైన సమాచారాన్ని సేకరించుకుని మాట్లాడాలని, ఇలా బూటకపు అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు.. ఈ సమావేశంలో సర్పంచ్‌లు అహరోను, కెయి.నరసింహులు, చింతకుంట ఈరన్న, చూడి బసిరెడ్డి, కాంట్రాక్టర్ నాగరాజు, భీమ, గౌస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాలో సీట్లపై ఉన్న శ్రద్ధ.. స్థానిక సమస్యలపై లేకపోయే..!

**(తరువాయి)** సుందరంగా వెలిగిపోతుందన్నట్లుగా..?రాష్ట్రవ్యాప్తంగా ఎలా ఉన్నా,ఆదోని పాలకపక్షం పనితీరు అద్భుతంగా పనిచేస్తుంది. అందుకే తెదేపా మౌనం వహిస్తుందనేది తెలుగుతమ్ముళ్ల తీరుతో తేటతెల్లమౌతుంది. ఏదిఏమైనా జగన్‌పై విమర్శించడానికి చంద్రబాబు,పవన్ కళ్యాణ్,మరికొన్ని ప్రాంతీయ,జాతీయ పార్టీల నాయకులు ఉన్నారు. ఆదోని స్థానిక నియోజకవర్గ సమస్యల విషయంలో టికెట్లు ఆశించి పెదవి విప్పని పదిమంది ఆశావాహ తెదేపా నాయకులపై పూర్తి నిరుత్సాహంలో ఆదోని ప్రజలు,పార్టీని నమ్ముకున్న తెలుగుతము ్మళ్లు ఉన్నారనేది వాస్తవం.చివరగా రోజు రోజుకు టికెట్ పై పుట్టగోడుగుల్లా పుట్టుకోస్తున్న తేదేపా క్యాడర్ ఆశావాహులు ఒక ముఖ్యమైన విషయం ఆపాదించుకోవాలి . నాయకులు ప్రజలనుండి , ప్రజాసమస్యలపై పోరాటంతో పుడతారు గెలుస్తారు గాని .. పార్టీలు ఇచ్చే టికెట్ల నుండి కాదని గ్రహించాలి ..?

## పిడిఎస్‌యూ రాష్ట్ర రాజకీయ తరగతులు జయప్రదం చేయాలి

**ఎమ్మిగనూరు క్రైం, ఆగష్టు 30 ప్రభాతవార్త:**

సెప్టెంబర్ 8,9,10వ తేదిలలో తిరుపతి నగరంలో జరుగు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ తరగతులను జయప్రదం చేయాలని పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ నాయుడు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో పిడిఎస్‌యూ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పిడిఎస్‌యూ నిర్మాత కామ్రేడ్ జార్జిరెడ్డి జన్మించిన చిత్తూరు జిల్లా కేంద్రంలో తిరుపతి నగరంలో రాష్ట్ర విద్య వైజ్ఞానిక తరగతులు జరుగుతున్నాయన్నారు. కేంద్రంలో మోడి ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిందని ఈవిద్యా విధానం ద్వారా విద్య కాసాయికరణ ప్రైవేటి కరణ చేస్తూ విద్యా వ్యవస్థను నాశన ం చేయడానికి పూనుకున్నాడన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేఖ విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం కోసం రాష్ట్ర విద్యా వైజ్ఞానిక తరగతులు జరుగుతున్నాయని, ఈ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నరసింహ రెడ్డి, రాజేష్, జావీద్, రామకోటి, మౌలాలి,రాజు, హేమంత్,దిలిప్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్ పూర్తిచేయండి

**కల్లూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త:** అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్‌ను పూర్తిచేయాలని ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు ఎంఇఒ సూచించారు. ఉపాధ్యాయులు తరగతి గదుల్లోకి సెల్‌ఫోన్లు తీసుకెళ్లకూడదని, బయాలజీ సబ్జెక్టు గురించి హైస్కూల్ టీచర్లకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారికి లీడర్‌షిప్ క్వాలిటి గురించి తెల్పడం జరిగింది. వర్కుబుక్ కరెక్షన్, పేపర్ కరెక్షన్ అప్‌డేట్‌గా ఉండాలి. వచ్చే నెల 5 తేది లోపల ఫేస్-2 ఆర్ఎఫ్ క్రెడిట్ అయిన వారు పనులు పూర్తిచేయాలన్నారు. వచ్చేనెల కాంప్లెక్ సమావేశానికి హాజరయ్యె సబ్జెక్టు ఉపాధ్యాయులు తమ వెంట టెక్స్‌బుక్స్, ట్యాబ్ తీసుకెళ్లాలన్నారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ సమస్యల గురించి ఎంఇఒ దృష్టికి తీసుకువచ్చారు. వాటి సమస్య పరిస్కారం గురించి చర్చించడం జరిగిందన్నారు.

## సచివాలయాల్లో ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు

**నంద్యాల విద్య, ఆగష్టు 30, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో విద్యాభ్యాసాన్ని అందరికి అందుబాటులో ఉంచేందుకు చదువుకోవాలని అశ ఉన్న వివిధ కారణాల వల్ల బడిఈడు దాటిపోయిన వారి కోసం ఏపీ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఓపెన్ టెన్తు, ఇంటర్‌కు అవకాశం కల్పిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 14 సంవత ్సరాలు దాటిన వారు నేరుగా అడ్మిషన్లు తీసుకొని టెన్తు, ఇంటర్ పరీక్షలకు హాజరుకావచ్చు. గతంలో అయా తరగతుల ప్రవేశాలకు ఓపెన్‌స్కూల్ పద్ధతిలో అన్‌లైన్‌లో మాత్రమే ధరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. టెన్తు, లేదా ఇంటర్‌కు అప్లయి చేసుకొని అడ్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఏడాదికి 2 సార్లు పరీక్షలు నిర్వహిస్తారు. ఎలాంటి చదువు లేకపోయినా నేరుగా పదవతరగతి అడ్మిషన్ తీసుకోవచ్చు. టెన్తు పాస్ అయిన వారు ఓపెన్ ఇంటర్ అడ్మిషన్‌కు అర్హులు. నేరుగా సచివాలయాల్లోనే రిజిష్టరు చేసుకుని అడ్మిషన్ తీసుకునే అవకాశం కల్పించింది. దీని కోసం ఓపెన్‌స్కూల్ సొసైటి వెబ్‌సైట్‌లో ధరఖాస్తుచేసుకోవాల్సి ఉంటుంది. ఈవిద్యాసంవత ్సరంలో ఇప్పటికే ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం అయింది. ఎలాంటి అదనపు ఫీజు లేకుండా సెప్టెంబరు 15 లోపు ధరఖాస్తు చేసుకోవాలి. అదనపు రుసుంతో అక్టోబరు 5 వరకు ధరఖాస్తుచేసుకోవచ్చు. ఏవరైతే పరీక్ష రాయాలనుకుంటున్నారో వారు సచివాయాలనికి వెళ్లి ధరఖాస్తు చేసుకోవచ్చు. ధరఖాస్తు చేసుకున్న తరువాత వాటిని పరిశీలించి అర్హులైన వారికి అడ్మిషన్ ఇస్తారు. వారి కోసం సొసైటి వెబ్‌సైట్‌లో అన్‌లైన్ పాఠాల బోధన ఉంచుతున్నట్లు సార్వత్రిక పీఠం అధికారులు తెలిపారు. ఈపాఠాలు నేర్చుకోవడం ద్వారా పరీక్షలను రాసి పాస్ అయ్యే శాతం ఎక్కువగా ఉంటుందన్నారు.

## బిటి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీ పోచా, ప్రభుత్వ సలహాదారు గంగుల

**ఉయ్యాలవాడ, ఆగష్టు 30, ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ ఎస్సీ కాలనీ నుంచి కొండుపల్లె గ్రామానికి నూతనంగా రూ.9.5 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణానికి నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డిలు భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమానికి ఉయ్యాలవాడ మండల కన్వీనర్ బుడ్డా చ ంద్రమోహన్‌రెడ్డి, ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, పోచా వెంకటరెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి, ఉయ్యాలవాడ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సిసి రోడ్డును ప్రారంభించిన ఎంపీ పోచా, గంగుల: దొర్నిపాడు మండల పరిధిలోని డబ్ల్యు గోవిందిన్నె గ్రామంలో కలుగొట్ల నుంచి గోవిందిన్నె గ్రామం వరకు, గోవిందిన్నె గ్రామం నుంచి కంపమల్ల రహదారిని రూ.1.4 కోట్లతో నిర్మించిన సిసి రోడ్డును, ఎస్సీ కాలనీలో రూ.17 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించిన ఏపీ జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్‌కానిస్టేబుల్, ఎస్ఐ పరీక్షలకు అవగాహన సదస్సు

**నంద్యాల సిటి, ఆగష్టు 30, ప్రభాతవార్త:** జిల్లా కేంద్ర గ్రంధాలయం నందు ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలపై అవగాహన సదస్సు జరిగింది. ఈకార్య క్రమానికి ఎం సుభాష్ చంద్రబోష్ అధ్యక్షులు జిల్లా గ్రంధాలయ సంస్థ కర్నూలు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ శ్రీధర్‌లు పాల్గొన్నారు. పాఠశాలను ఏవిధంగా గుర్తించుకోవాలో, వాటిని ఏవిధంగా చదవాలో తెలియజేశారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివి ఉన్నతస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. పాఠశాల గదిలో ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అప్పటికప్పుడే అడిగి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్టాంప్ రైటర్లు, వెండర్‌లను కనుమరుగు చేసేందుకు కుట్ర

**నంద్యాల సిటి, ఆగష్టు 30, ప్రభాతవార్త:** ప్రభుత్వం స్టాంప్ రైటర్లు, స్టాంప్ వెండర్ల కడుపుకొట్టెప్రయత్నం చేస్తుందని ఆ సంఘం నంద్యాల పట్టణ అధ్యక్షులు షెక్ ఫరూక్ తెలిపారు. బుధవారం పట్టణంలోని సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయం వద్ద వారు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం ఇటీవల ప్రైమ్-2.0 ప్రాజెక్టుతో స్టాంప్ రైటర్లు, స్టాంప్ వెండర్లు లేకుండా రిజిస్ట్రేషన్ చేయాలని కొత్త నిబంధనలు చేస్తున్నారన్నారు. దీనివల్ల ప్రజల ఆస్తులకు భద్రత ఉండదన్నారు. దీనిని నిరసిస్తు కొన్ని రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా పెన్‌డౌన్ కార్యక్రమాన్నిచేపట్టామన్నారు. ఇందులో భాగంగా పట్టణంలో ఉన్న 118 మంది స్టాంప్ రైటర్లు, వెండర్లుఅందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రెజరర్ రమేష్‌బాబు, హాజీఫీరా, వుశేన్‌బాష, నాగరాజులు పాల్గొన్నారు.

## అవోపా ఆధ్వర్యంలో ఉచిత గుండె, కంటి ఆపరేషన్లు

**- ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు నగేష్ కాకుబాల్**

**ఆదోనిలీగల్, ఆగష్టు30, ప్రభాతవార్త ;** సెప్టెంబర్ 3వ తేదీన ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో శాంతిరామ్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ సౌజన్యంతో ఆదోని పట్టణంలోని చిన్నశక్తి గుడి వద్ద గల జిహేశ్వర పాఠశాలలో వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఎన్ఆర్ఐ మరియు ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు నగేష్ కాకుబాల్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవసరమైన వారికి ఈ శిబిరంలో గుండె, కంటి ఆపరేషన్‌లు చేయించుకుంటున్నట్లు చెప్పారు. అవోపా వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదోని పట్టణ అవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా మాట్లాడుతూ గుండెకు సంబంధించి ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, లిపిడ్ ప్రొఫైల్ కొలెస్ట్రాల్, టీజీఎల్, హెచ్‌డీఎల్, వీడీఎల్, ఈసీజీ, టుడీఏకో, టీఎంటీ పరీక్షలు డాక్టర్‌ల సలహాల మేరకు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఉచిత శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం కార్యదర్శి మిరియాలశ్రీధర్ మాట్లాడుతూ గుండె, కంటి పరీక్షలు అనంతరం ఆపరేషన్‌లకు అవసరమైన వారికి డాక్టర్‌ల సలహాల మేరకు నంద్యాల శాంతిరామ్ ఆస్పత్రిలో ఉచిత ప్రయాణ సౌకర్యంతో చేయించడం జరుగుతుందన్నారు. నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అవోపా ఉపాధ్యక్షులు ప్రతాప్, ఈరన్నశెట్టి, రంగా, సభ్యులు, రఘు, మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు సంగీత, వంకదారు మమతశ్రీ, బిందు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల వివరాలు సేకరించిన అధికారులు

**మంత్రాలయం,ఆగష్టు 30,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని మృతి చెందిన ఓటర్ల వివరాలను బుధవారం అధికారులు సేకరించారు.మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో మృతి చెందిన ఓటర్లను జాబితా నుండి బిఎల్ఓలుతొలగించలేదని కొంతమంది ఆర్ఓకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు విచారణలో భాగంగా సూపర్‌వైజర్ నూర్ అహ్మద్ ఆధ్వర్యంలో బిఎల్ఓలతో కలిసి ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించారు.మృతి చె ందిన వారి ఓటర్లను జాబితా నుండి తొలగించినట్లు అధికారులు గుర్తించారు. కాబట్టి బిఎల్ఓలు ఓటర్ల నమోదు ప్రక్రియను పగడ్బందీగా చేయాలని సూచించారు.వీరివెంట బిఎల్ఓలు భీమన్నగౌడ్,భీమయ్య తదితరులు ఉన్నారు.

## రెగ్యులర్ వార్డెన్లను నియమించాలి

**ఆదోని రూరల్,ఆగష్టు 29,ప్రభాతవార్త :** ఆదోని డివిజన్‌లో 2,3హాస్టళ్లకు ఇంచార్జ్‌లు ఇస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రెగ్యులర్ వార్డెన్లను నియమించాలని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్ అన్నారు. బుధవారం డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ధణాపురం ఉదయ్ మాట్లాడుతూ ఎక్కడైతే హాస్టల్ ఉందో స్థానికంగా ఉండే హెచ్ఎంకి ఇంచార్జ్ ఇవ్వాలని ఈ విధంగా ఇవ్వటం వల్ల విద్యార్థులకు అన్నిరకాలుగా అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు. రెండు,మూడు ఇంచార్జ్‌లు ఇవ్వడం వల్ల ఒక హాస్టల్ నుండి మరొక హాస్టల్‌కు వార్డెన్ వెళ్లేలోపు విద్యార్థులకు ఏదైన జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఇదేవిధంగా కొనసాగితే డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఎస్ఎఫ్ నాయకులు కిరణ్, సూరి,విక్రమ్,అరుణ్,తేజ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్డు ప్రైమ్ 2.0తో దస్తావేజు లేఖరులకు మనుగడ ఉండదు

**నందికొట్కూరు,ఆగష్టు 30,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ వారు నూతనంగా రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశ పెడుతున్న కార్డు ప్రైమ్ 2.0వలన దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లకు మనుగడ ఉండదని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంఘం పిలుపు మేరకు రెండు రోజుల పెన్ డౌన్ కార్యక్రమం చేపడుతున్నట్లుగా సబ్‌రిజిష్టర్ చంద్రమౌళికి వినతి పత్రం అందజేశారు. దీంతో సబ్‌రిజిష్టర్ కార్యాలయంలో పనులు స్థంభించి పోయాయి. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు, కంప్యూటర్ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

## 2న సాగునీటి ప్రాజెక్టులపై జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

**దేవనకొండ,ఆగష్టు 30,ప్రభాతవార్త :** సెప్టెంబరు 2న ఆలూరులో సిపిఐ ఆధ్వర్యంలో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటిశెట్టి,మండల కార్యదర్శి ఎం నరసరావులు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి ప్రజా కార్మిక,కర్షక సమస్యల పరిష్కారం కొరకు ప్రారంభమైన బస్సుజాత సెప్టెంబరు 2న ఆలూరుకు రానున్న సందర్భంగా సిపిఐ కోటకొండలో,గుడిమిరాళ్లలో శాఖ సమావేశం బుధవారం పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని రక్షించండి..దేశాన్ని కాపాడండి..అన్న నినాదంతో బస్సుయాత్ర సాగుతుందని రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులపై సెప్టెంబరు 2న ఆలూరులో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ సహాయ కార్యదర్శి రామన్న,ఏపి వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జక్కల హరిశ్చంద్ర,ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు గిరిబాబు,ప్రజా సంఘాల నాయకులు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుండి కాపాడండి

**- రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర**

**తుగ్గలి,ఆగష్టు 30,ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీలోని సర్వేనంబర్ 644లో గల గ్రామకంఠంలోని భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ రవికి వినతిని అందచేశారు. తహశీల్దార్ సానుకూలంగా స్పందించి భూ సమస్య పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కె విజయభాస్కర్,సర్పంచ్ రామాంజనేయులు,తుగ్గలి రంగ మాజీ సర్పంచ్ మద్ది పుల్లన్న,మాజీ ఉప సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకులు రాజకీయంగా బలోపేతం కావాలి

**మాధవరం(మంత్రాలయం),ఆగష్టు 30,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని వాల్మీకులందరూ రాజకీయంగా బలోపేత ం కావాలని మాజీ కెడిసిసి బ్యాంకు చైర్మెన్ నల్లగౌను రామిరెడ్డి తనయులు రాఘవేంద్రరెడ్డి,రఘునాథ్‌రెడ్డి,రామకృష్ణారెడ్డిలు అన్నారు.బుధవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని తమ స్వగృహంలో మంత్రాలయంలో నిర్మిస్తున్న వాల్మీకి విగ్రహానికి రూ.1.50 లక్షలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని వాల్మీకులందరూ ఐక్యమత్యంతో రాజకీయంగా ఎదగాలని కోరారు.వాల్మీకుల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.అనంతరం విరాళం అందజేసిన రామిరెడ్డి తనయులను వాల్మీకి నాయకులు దుశ్శాలువా,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మీకు అండగా ఉంటామని వాల్మీకి నాయకులు రామిరెడ్డి తనయులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర,ఎంపిటిసి నక్కి వెంటేష్,డిసి తిమ్మప్ప,కాశీం,మిడిగిలదిన్నె రామాంజి,మేకల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకటనలకే పరిమితమైన ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు

**- నెట్ కార్యాలయాల చుట్టు తిరుగుతున్న విద్యార్థులు**

**నందికొట్కూరు,ఆగష్టు 30,ప్రభాతవార్త:** సార్వత్రిక దూర విద్య విధానం-స్వేచ్ఛాయుత విద్యా విధానం అంటు ప్రభుత్వం అందమైన బ్రోచర్లను విడుదల చేసి ఓపెన్ స్కూల్స్ ద్వారా 10వ తరగతి మరియు ఇంటర్ చదువు కోవచ్చునని ప్రకటన విడుదల చేసింది. అయితే అధికారుల సమన్వయ లోపంలో ఆచరణలో అది అమలు కావడంలేదు. జూనియర కళాశాలలో వీటికి సంభధించిన వివరాలు ఉంటాయని ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని నోటిఫికేషన్ విడుదల చేసిన కళాశాలలో అది అమలు కావడంలేదు. విద్యార్థులు ఇంటర్,పదవ తరగతిలో చేరేందుకు వెళితే ఇక్కడ కాదు నెట్ కేంద్రాలకు వెళ్ళండి అని అక్కడికి వెళితే ప్రిన్సిపాల్‌ను కలవండి చెప్పడంతో విద్యార్థులు భాధలు వర్ణణాతీం. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని కింది స్థాయి అధికారుల నిర్లక్ష్యంతో దూర విద్య ద్వారా చదువు పూర్తి చేసుకుందామన్న విద్యార్థుల ఆశలు నీరిగారి పోతున్నాయి. జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ఈ నెల 30న చివరి తేదీ అని ప్రకటించారు. అయితే క్షేత్రస్థాయిలో ఇంత వరకు దరఖాస్తులకు సంభంధించిన ఐడి, పాస్‌వార్డ్ రాలేదని మేము ఏమిచేయలేమని నెట్ సెంటర్ నిర్వాహకులు చెబుతున్నారు. దూర విద్య ద్వారా చదువును పూర్తి చేసుకుందామన్న విద్యార్థులకు ఇన్ని ఇక్కట్లు ఉండడంతో ఆసక్తి ఉన్న విద్యార్థులు కూడ విద్యకు దూరం అవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు దీనిపై స్పష్టమైన ప్రకటన ఇస్తే ఎంతో మంది విద్యార్థులకు అవవకాశం కల్పించినట్లు అవుతుందని పలువురు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**ఆదోని రూరల్,ఆగష్టు 29,ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన సంఘటన బుధవారం మదిరె గ్రామ మద్యలో చోటు చేసుకుంది. ఇస్వి ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు గుర్తుతెలియని వ్యక్తి హనవాలు గ్రామం మరియు మదిరె గ్రామం మద్యలో ఆగిఉన్న ఎద్దులబండిని తన మోటార్ సైకిల్‌తో ఢీకొట్టి స్వల్పగాయాలతో స్పృహ తప్పి పడిపోయాడు. కావున ఈ వ్యక్తి మరియు మోటార్ సైకిల్ వివరాలు తెలిసిన వారు 9121101143కు తెలియజేయాలని ఎస్ఐ తెలిపారు.

## మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**దేవనకొండ,ఆగష్టు 30,ప్రభాతవార్త :**

మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు భారీగా దెబ్బతిన్నాయని మండల రైతాంగాన్ని ఆదుకునేందుకు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్,రైతుసంఘం మండల కార్యదర్శి కోటకొండ సూరిలు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి సిపిఎం నాయకులు ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సూరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీరశేఖర్ మాట్లాడుతూ రెండు,మూడుసార్లు విత్తనాలు వేసినా ప్రస్తుతం ఉన్న వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ఎకరాకు రూ.50వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరువుపై ప్రజాప్రతిని స్పందించి కరువు మండలంగా ప్రకటింపచేసి రైతులను ఆదుకునేందుకు కృషి చేయాలని వారు విజ ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు బజారి,ప్రహ్లాద, హమీద్,రంగన్న, ఎల్లప్ప,మల్లేష్,భాషా ఆయాగ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జూపాడుబంగ్లా పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ

**: భూ ఆక్రమణ దారులపై పిడి యాక్టు-ఎస్‌పి రఘువీరారెడ్డి**

**జూపాడుబంగ్లా, ఆగష్టు 30, ప్రభాతవార్త :**



జూపాడుబంగ్లా పోలీసు స్టేషన్‌ను నంద్యాల జిల్లా ఎస్‌పి రఘువీరారెడ్డి బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి వివిద కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను, పోలీసు క్వాటర్సు,స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీసుస్టేషన్‌కు సంబందించిన స్థలం చుట్టూ కంచే ఏర్పాటు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆయన స్టేషన్‌లోని లాక్ అప్,రికార్డు గదులు, బాత్‌రూమ్‌లను పరిశీలించిన ఆయన స్టేషన్లో పలు కేసులపై ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న కేసులు త్వరగా విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తైన వెంటనే కోర్టులో చార్జ్‌సీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మహిళలపై జరుగు నేరాలపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలన్నారు. మిస్సింగ్ కేసుల్లో సత్వరంగా పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో దొంగతనాలపై ప్రత్యేక ద ృష్టి పెడుతూ రాత్రి గస్తీని పెంచేందుకు చర్యలు చేపట్టామన్నారు.అదే విధంగా పాత నేరస్థుల కదిలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. జూదం,మట్కా, అ క్రమ రేషన్ బియ్యం తరలింపు,నాటుసారా తయారీ, అమ్మకం,వినియోగం తదితర వాటిని అరికట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలను చైతన్య వంతులు చేయాలన్నారు. వాహనదారులు తప్పనిసరి లైసన్సు పొందాలని, వాహనలు నడిపే సమయంలో రికార్డులు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు దారి పిల్లలకు ద్విచక్రవాహనాలను ఇవ్వద్దని, ఏవైన సంఘటనలు జరిగితే వారే పూర్తి భాద్యత వహించాలన్నారు. 2021 సంత్సరం నుండి 2022లో,2022 సంత్సరంతో పోలిస్తే 2023లో జిల్లాలో రోడ్డుప్రమాదాలు గణనీయంగా తగ్గించడం జరిగిందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించే నేర చరిత్ర గల వారిపై, రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా వుంచి, వారి కదిలికలను ఎప్పటికపుడు గమనిస్తూ ఉండాలన్నారు. భూ కబ్జాదారులపై పిడి యాక్టు కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. భూదందాలకు ,అక్రమణలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్‌పి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐతోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మకర్తల మండలి విస్తృత సమావేశం

**శ్రీశైలంప్రాజెక్ట్సు,ఆగష్టు30,ప్రభాతవార్త**



శ్రీశైలం దేవస్థానంలో ధర్మకర్తల మండలి విసృత సమావేశంను బుదువారంనాడు నిర్వహించడం జరిగింది.కాగా దేవస్థానం పరిపాలన భవన సముదాయంలో అజెండాలోని ఆయా అంశాలపైన విసృతంగా కోనసాగింది.ఈక్రమంలోనే ఉధయం 11 గంటల సమయానికి పాలక మండలి సమావేశం ప్రారంభమవ్వడంతో తిరిగి మధ్యాహ్నం వరకు వాడివేడిగా అంశాలపైన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ నేపధ్యాంలోనే శ్రీశైలం నియేజకవర్గం శాసన సభ్యులు శిల్పాచక్రపాణిరెడ్డి,ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి,శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న సమక్షంలో సభ్యులతో సమావేశం కొనసాగింది.ఈ నేపథ్యాంలోనే ధర్మకర్తల మండలి సమావేశ అంజెండాలో 46అంశాలతో ప్రారంభం కాగా వాటిలో విసృత సమావేశంలో 36 అంశాలను మండలి అమొదం తెలపడం జరిగింది. ఈక్రమంలోనే 6 అంశాలను వాయిదా వేయగా 4 అంశంలను తిరస్కరించబడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు శ్రీమఠం విరూపాక్షయ్యస్వామి, మేరాజోత్ హనుమంతు నాయక్, గురుమహంత్ ఉమామహేష్,కనకదుర్గ,ప్రత్యేక ఆహ్వానీతులు తన్నిరు ధర్మరాజు, మదుసుదన్‌రెడ్డి, ఎక్స్‌అఫిషియే సభ్యులు హెచ్.వీరయ్య,దేవస్థానం అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## హౌస్ టు హౌస్ సర్వే పూర్తి..

**- నూతన ఓటర్స్ ప్రక్రియ కోసం స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయండి**

**- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్**

**ఆదోని రూరల్,ఆగష్టు 30,ప్రభాతవార్త :**



ఇంటింటి సర్వే 99.70శాతం 2,51,573 ఓటర్స్‌కు గాను 2,50,821ఓటర్సును సర్వే పూర్తి చేశామని అలాగే స్పెషల్ సమ్మరీ రివిజన్-2024కార్యక్రమాన్ని విజయవంతంగా ఎటువంటి లోపాలకు ఆస్కారం లేకుండ పటిష్టమైన తుది ఓటర్ల జాబితాను జనవరి 5వ తేదీ 2024న ప్రచురించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా అందుకు సహకరించాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024పై తహశీల్దార్ వెంకటలక్ష్మి,ఎంపిడిఒ గీతావాణి,డిఎల్‌పిఒ శ్రీనివాసులుతో కలిసి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024లో ఎక్కడ కూడా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండ భాద్యతాయుతంగా నిర్వహిస్తామన్నారు. నూతన ఓటర్స్ కొరకు స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించి ప్రతి పౌరునికి ఓటు హక్కు యొక్క ప్రాధాన్యత వివరించి నూతన ఓటర్స్‌గా ఏర్పాటు చేయుటకు వారి నుండి సంబంధిత పత్రాలు తీసుకుని జనవరి 5న ప్రచురించనున్న జాబితాలో వారిని పొందుపరుస్తామన్నారు.

## ప్రయాణికుల కోసం ఆర్టీసిలో గిఫ్ట్ బాక్స్ పథకం

**నందికొట్కూరు,ఆగష్టు 30,ప్రభాతవార్త:** ఆర్టీసీ ప్రయాణించండి సురక్షితంగా గమ్యం చేరండి అనే కార్యక్రమాలలో భాగంగా ప్రయాణికుల కోసం నూతనంగా ఆర్టీసిలో గిఫ్ట్ బాక్స్ పథకం ప్రవేశపెట్టినట్లుగా డిపో మేనేజర్ నాగేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్టీసి బస్సులో ప్రయాణించే వారు తాము తీసుకున్న టికెట్టు వెనుక వైపు తమ పేరు మరియు ఫోన్ నెంబర్ రాసి బస్టాండులో ఏర్పాటు చేసిన బాక్స్‌లో వేయాలని తెలిపారు. ప్రతి నెల 8వ తేదీ మరియు 23వ తేదీన గిఫ్ట్ బాక్స్ తెరిచి 1వ,2వ,3వ బహుమతులను ప్రకటించడం జరుగుతుందని కావున ప్రయాణికులు ఆర్టీసి బస్సులో ప్రయాణించి ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లెరూరల్,ఆగష్టు30,ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గురువారం నుంచి పట్టణంలోని ఆయన స్వగృహం నందు ప్రజలకు,వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలకు,అధికారులకు,అనధికారులకు అందుబాటులో ఉంటారని వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ మేరకు ప్రజలు,అధికారులు నేటి నుంచి ఎమ్మెల్యేను కలవచ్చునని ఆయన తెలియజేశారు.

## దశల వారిగా కాలనీల అభివృద్ధి

**- నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి**

**బేతంచెర్ల,ఆగష్టు30,ప్రభాతవార్త:**

నగర పంచాయతీ పరిధిలోని కాలనీలను దశలవారిగా అభివృద్ధి చేస్తామని నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి అన్నారు.బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నందు సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఇప్పటి వరకు పట్టణంలోని 20 వార్డులల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వివరించడం జరిగింది.అలాగే పలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి ప్రాతినిధ్యం వహిస్తున్న కౌన్సిలర్లు తీసుకురావడం జరిగింది.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ప్రతి కాలనీ సమస్యలను గుర్తించి ప్రణాళికబద్ధంగా పరిష్కరించుకుంటూ దశలవారిగా కాలనీల అభివృద్ధిని కొనసాగిస్తున్నామని అందుకు సభ్యులందరూ కూడా సహకరించాలని కోరారు.నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు,కౌన్సిలర్లు,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలను పెంచాలి

**అవుకు, ఆగష్టు30,ప్రభాతవార్త:**

అవుకు మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంను బుధవారం డాక్టర్ ఎస్.ఎం.డి.జఫ్రుల్లా డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ హాస్పటల్ సర్వీసెస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం అక్కడ అందుకుంటున్న సేవల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ జఫ్రుల్లా మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పలపాడు మరియు అవుకు సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిచే సమావేశం నిర్వహించి మాత శిశుమరణాలు తగ్గించే దిశగా ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు చేయించుకుంటే తల్లిబిడ్డ క్షేమంగా ఉంటారని తెలియజేశారు.ఇందులో భాగంగా అవుకు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు పెంచాలని దానికి అనుగుణంగా తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ మరియు 108 వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని,డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత ప్రసవాలు మరియు ఆరోగ్య ఆసరా అందించడం జరుగుతుందని తెలియజేశారు.ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.అదే విధంగా అవుకు మండల ప్రజలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వినోద్ కుమార్,అవుకు సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవికుమార్,డాక్టర్ చాణుక్య,డాక్టర్ కళ్యాణ్,డాక్టర్ ఇంద్ర కళ్యాణి,సూపర్‌వైజర్ కమల్‌సాహెబ్,ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు అవుకు సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత

**గడివేముల, ఆగష్టు30, ప్రభాతవార్త ;**

మండలకేంద్రమైన గడివేముల గ్రామానికి చెందిన సిరివెళ్ల జంబులయ్య మంగళవారం మరణించాడు. అతని భార్య సాలమ్మకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలను ఉప సర్పంచ్ తలారి బాలచెన్ని బుధవారం అందించారు. మిగతా రూ.90 వేలను నేరుగా అకౌంట్‌లో జమ చేయడం జరుగుతుందన్నారు. బాధితా కుటుంబానికి వైఎస్సార్ బీమా అండగా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ అరుణ, వలంటీర్ విజయ తదితరులు ఉన్నారు.

## శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయానికి విరాళం



**బనగానపల్లెరూరల్, ఆగస్టు30, ప్రభాతవార్త:** బనగాన పల్లె మండలంలోని టంగుటూరు గ్రామ శివార్లలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కొరకు మండలంలోని అప్పలాపురం గ్రామానికి చెందిన కీ.శే.కదపయ్యగారి వెంకటరెడ్డి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని సావిత్రమ్మ, కుమారులు శ్రీనివాసరెడ్డి, రామపుల్లారెడ్డి వీరి కుటుంబ సభ్యులు శ్రీపెద్దమ్మ తల్లి మీద భక్తితో నిత్యన్నదాన భవన నిర్మాణానికి తమ వంతు విరాళంగా రూ.50,116ల నగదును అందజేశారు. ఈ మేరకు దాత కుటుంబ సభ్యుల పై శ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుకున్నారు. అదే విధంగా ఆలయ కమిటీ తరుపున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కర్ణాటక మద్యం రవాణా జరగకుండా గట్టి చర్యలు



**ఆదోనిటౌన్, ఆగస్టు30, ప్రభాతవార్త ;** అక్రమ మద్యం సరఫరాపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతామని సెబ్ సీఐ హరికృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆదోని మండలంలోని ఇస్వీ గ్రామంలోని జోడి బసవన్నగుడి వద్ద ఆదోని పట్టణానికి చెందిన బోయ దుబ్బ నరసింహులు, బోయ విజయ్ అనే ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్‌పై 18 బాక్సుల ఓసీ డీలక్స్ విస్కీ కర్ణాటక మద్యాన్ని రవాణా చేస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. ప్రాపర్టీని స్వాధీనం చేసుకుని, బైకును సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఇందులో విజయ్ అనే వ్యక్తి తప్పించుకుని పారి పోయాడన్నారు. నరసింహాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. త్వరలోనే విజయ్‌ను పట్టుకుంటామని చెప్పారు. ఎప్పటికప్పుడు అక్రమంగా మద్యం సరఫరా గాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అక్రమ మద్యం సరఫరా జరగకుండా గట్టి నిఘా ఉంచామన్నారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐలు మధుసూదన్‌రెడ్డి, శివ, పీసీలు శ్రీనివాస్, రోహిన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణి



**కల్లూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త:** పాణ్యం నియోజకవర్గంలోని ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వచ్చిన రూ.3,60,000ల చెక్కులను బుధవారం పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి చేతుల మీదుగా ముగ్గురికి అందజేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి పేద, బడుగు, బలహీనవర్గాలకు ఎంతో ఊరట నిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని సాధించేందుకు తరలిరండి

**-ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు, జిల్లా ఫ్యాప్టో చైర్మన్ మాధవస్వామి**



**బనగానపల్లెరూరల్, ఆగస్టు30, ప్రభాతవార్త:** ఉద్యోగ, ఉపాధ్యాయులకు గతంలో ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని సాధించేందుకు సెప్టెంబర్ 1వ తేదిన విజయవాడలో జరిగే ధర్నాకు ప్రతిఒక్క ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలిరావాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు, జిల్లా ఫ్యాప్టో చైర్మన్ మాధవస్వామి అన్నారు. బుధవారం బనగానపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి వచ్చిన ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో బి.మాధవస్వామి అధ్యక్షతన నిరసన కార్య క్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాధవస్వామి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక హామీలను ఇవ్వడం జరిగిందని అందులో ఇకటి కూడా నెరవేర్చకపోగా ఉపాధ్యాయుల, ఉద్యోగుల జీతాలకు నరకప్రయాంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వారంలోనే ఇస్తామని చెప్పారని కాని ఈ ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాల నాలుగు నెలలు అయినప్పటికి ఇంకా వారం రోజులు కాలేదా అని ప్రశ్నించారు. అదే విధంగా పాత పెన్షన్ విధానాన్ని తప్పా ఏ పెన్షన్ ఇచ్చినా ఒప్పుకొనే ప్రసక్తేలేదని నినదించారు. జీపీఎస్ విధానంతో ఉద్యోగుల, ఉపాధ్యాయుల జీవితాలను దుర్భర స్థితిలో నెట్టేవేసే స్థితిలో తీసుకువస్తే ఉద్యమాలు మరింత ఉధృతమవుతాయని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం పాత పెన్షన్ మన హక్కు దాన్ని సాధించడానికి ఉద్యమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ బనగానపల్లె మండల అధ్యక్షులు జె.వెంకటకృష్ణుడు, ఏపీటీఎఫ్ 257 జిల్లా కార్యదర్శి హరినాథ్ గౌడ్, యాగంటప్ప, గోపాలరావు, బ్రహ్మయ్య, కుమార్‌బాబు, రాజునాయక్, ఖాద్రీ, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్, రామస్వామి, ఖలీల్, సన్నన్న, సుబ్బరాయుడు, జరీనా బేగం, స్వర్ణలత, వరలక్ష్మి, రేణుకాదేవి, ఓబులమ్మ, పుష్పలత, నైమున్నీసాబేగం మరియు అధిక సంఖ్యలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాడుదాం



**ఆదోనిలీగల్, ఆగస్టు30, ప్రభాతవార్త ;** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా, రైతు, నిరుద్యోగ వ్యతిరేక విదానాలపై ఎప్పటికప్పుడు పోరాడాలని సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, సీనియర్ నాయకులు ఈరన్న, కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని బుధవారం వారు సీపీఎం సమరభేరి కరపత్రాలను, పోస్టర్‌లను స్థానిక సుందరయ్యభవనంట విడుదల చేశారు. ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతూ ప్రభుత్వాలు వేస్తున్న ఈ భారాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తున్నట్లు చెప్పరు. ఈ కార్యక్రమంలో నాయకులు రామానాయుడు, అంజి, శివ, రామంజి, మోహన్, భీమ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలు ఆర్టీఐ పరిధిలోకి వస్తాయి

**-హిందూదేవాలయ పరిరక్షణ ట్రస్ట్**

**నంద్యాల విద్య, ఆగష్టు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని హిందూదేవాలయాలతో పాటు ఇతర ఆలయాలు అన్నికూడ ఆర్టీఐ పరిధిలోకి వస్తాయని హిందూ దేవాలయ పరిరక్షణ ట్రస్ట్ (హెచ్‌డిపిటి) ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు నిర్వహణకు సంబంధించి అక్రమాలు జరిగినట్లు భావించిన సంబంధిత అధారాలతో స్థానిక సివిల్‌కోర్టుకు ఫిర్యాదు చేసి విచారణ కోరే అధికారం దేవాదాయశాఖ చట్టం ద రిలిజిఎస్ ఎండోమెంట్ యాక్టు 1863లో పౌరులకు కల్పించబడింది. దేవాలయాలు సమాచార హక్కుచట్టపరిధిలోకి రావనే కేవలం ఒక రిట్‌పిటిషన్‌లోని ఇంటిరియం అర్డర్‌ను చూపిస్తు కొన్ని దేవాలయ అధికారులు అక్రమార్జనకు పాల్పడుతున్నారన్న అరోపణలు వ్యక్తం అవుతున్నాయి. దేవాదాయశాఖలో జరిగే అక్రమాలకు సంబంధించి న్యాయస్థానంలో ఫిర్యాదుచేసి విచారణ కోరవచ్చని చట్టంలో ఉన్నట్లు పేర్కొనబడింది. సమాచారహక్కు చట్టపరిధిలోకి వస్తాయంటూ పూర్వపు సమాచార కమిషనరు విజయబాబు వివరణ ఇచ్చారు. ఆదాయంకు మించి అస్తులు ఉన్న అవినీతి రెవిన్యూ అధికారులు అక్రమ సంపాదనపై దాడులు జరపవచ్చని ఆయన పేర్కొన్నారు.

## ప్రభోద సేవా సమితి అధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మష్టామి వేడుకలు



**నంద్యాల, ఆగష్టు 30, ప్రభాతవార్త:** శ్రీ ఆచార్య ప్రభోదానంద యోగేశ్వర్ల దివ్య అశీస్సులతో నంద్యాల మండలంలోని పెద్ద కొట్టాల గ్రామంలో రామాలయం వద్ద శ్రీకృష్ణ జన్మష్టామి వేడుకలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నంద్యాల కమిటీ సభ్యులు రవిశేఖర్‌రెడ్డి, చంద్రసాయి, రామకృష్ణ, భరత్, హరిలు పేర్కొన్నారు. సెప్టెంబరు 6వ తేదిన బుధవారం ఉదయం 7 గంటలకు పూజా మందిరం వద్ద భక్తిశ్రద్దలతో శ్రీకృష్ణ భగవానుని పూజకార్యక్రమం భగవద్గీత శ్లోకాల పఠనంతో వేడుకలు ప్రారంభం అవుతాయి. 7వ తేది ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయి. శ్రీఆచార్యప్రభోదానంద యోగేశ్వరుల వారి సంచలనాత్మక, అధ్యాత్మిక గ్రంధాలు, ప్రసంగాలు డివిడిల ప్రదర్శన నిర్వహిస్తారు. అధ్యాత్మిక ప్రియులు, శ్రీకృష్ణ భక్తులు వచ్చిన ఊరేగింపులో పాల్గొని ఆ దేవదేవుని దీవెలను పొందాలని కోరారు. నంద్యాల రూరల్ ఎస్ఐ రాంమోహన్‌రెడ్డికి కార్యక్రమాలు ఊరేగింపుకు అనుమతితో పాటు ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో మురళీకృష్ణయాదవ్ సంఘం అధ్యక్షులు మధుసూధన్‌యాదవ్, సుధాకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐపిఎస్ ఆకె రవికృష్ణ జన్మదిన వేడుకలు



**దేవనకొండ, ఆగస్టు 30, ప్రభాతవార్త :** గత కర్నూలు జిల్లా ఎస్పీ ఆకె రవికృష్ణ జన్మదిన వేడుకలు కప్పట్రాళ్ల గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కప్పట్రాళ్లను దత్తత తీసుకున్న గత జిల్లా ఎస్పీ ఆకె రవికృష్ణ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని దేవనకొండ ఎస్ఐ భూపాలుడు ప్రారంభించారు. 20మంది కప్పట్రాళ్ల యువత రెడ్‌క్రాస్ సొసైటీ వారికి స్వచ్ఛంధంగా రక్తదానం చేయడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో దేవనకొండ ఎస్ఐ భూపాలుడు మాట్లాడుతూ గత జిల్లా ఎస్పీ రవికృష్ణ ఐపిఎస్ కప్పట్రాళ్ల గ్రామంలో తానా, స్త్రీ శక్తి భవన్, జిల్లా పరిషత్ హైస్కూల్, కళ్యాణ మండపం, వాటర్ ప్లాంట్ మరియు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మొదలగు వాటిని స్థాపించడం జరిగిందన్నారు. గ్రామంలో రోడ్డు, నీటివసతిని ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ బి నారాయణ, జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం ప్రశాంతి, ఎంపిపి స్కూల్ హెడ్‌మాస్టర్ హుస్సేన్, ఎంపిటిసి రూపమ్మ, చింతమాను రవికుమార్, కౌలయ్య, చిన్న లాలప్ప, కె రాజు, చింపిరన్న, గొర్ల సుంకన్న, మహాలింగడు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనరును వెంటనే బదిలీ చేయాలి



**నంద్యాల రూరల్, ఆగష్టు 30, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని షాప్ యజమానులు చెత్త పన్ను కట్టలేదని మున్సిపల్ కమిషనరు అవేశంతో చేయి చేసుకోవడం సరైన పద్దతి కాదని ఒక హోదాలో ఉండి ఇలా దురుసుగా ప్రవర్తించడం మున్సిపల్ కమిషనరు హోదాను దిగజార్చుకోవడమేనని సిపిఐ (ఎంఎల్)ఆర్ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ తెలిపారు. నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కమిషనరుగా ఎంతో మంది పనిచేసి తమ హోదాను కాపాడుకున్నారని ఇప్పుడున్న కమిషనరు కౌన్సిలర్ల, ప్రజల పట్ల ఏమాత్రం సభ్యతగా నడుచుకోవడం లేదని కమిషనరు దురుసుగా ప్రవర్తించడం తన దుహంకారానికి నిదర్శనమని అన్నారు. ఇక ముందు ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే మున్సిపల్ కమిషనరును వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయులు విద్యార్థులకు సరళమైన పద్దతుల్లో విద్యాబోధనచేయాలి - ఎంఈఓ



**పగిడ్యాల, ఆగష్టు 30, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు విద్యార్థులకు సరళమైన పదదతుల్లో విద్యాబోధన చేయాలనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీపాఠశాలలో తెలుగు పాఠ్యాంశాలపై బోధన నిర్వహించే పాఠశాల సముదాయాన్ని మండల విద్యాశాఖాదికారి పి.సుభాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.మధుసూధనరావు పరిశీలించారు. నెలకు ఒక సారి పాఠశాల సముదాయం కార్యక్రమం నిర్వహించడం గతనెలలో జరిగిన పాఠ్యాంశాల గురించి విద్యార్థుల స్థితిగతులు, ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలను పంచుకోవడం, తరగతిగదిలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలనీచర్చించుకోవడం నెలకు ఒకసారి జరుగుతూవస్తుంది. పాఠశాల సముదాయాన్ని ఈ కార్యాక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధనరావు పరిశీలించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**:- ఏపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య డిమాండ్**



**హొళగుంద, ఆగస్టు 30, ప్రభాతవార్త :** వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఏపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, సిపిఐ మండల కార్యదర్శి మారెప్ప, రైతుసంఘం మండల కార్యదర్శి కృష్ణయ్య, మౌలాసాబ్‌లు డిమాండ్ చేశారు. ఈసారి వర్షాలు కురవక నష్టపోయిన పంటపొలాలను బుధవారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్, జూలై మాసాల్లో అరకొర వర్షాలు కురవడంతో పంటలు పెరగలేదని, ఆగస్టు మాసంలో అసలే వర్షాలు లేక పత్తి, వేరుశనగ, సజ్జ, జొన్న, కంది, ఆముదం పంటలు ఏమాత్రం ఎదుగుదల లేక, పూత, కాయలు లేక పంట దిగుబడి వచ్చే పరిస్థితి లేదన్నారు. కావున పంటలు సాగు చేసిన రైతులను ఆదుకోవాలని అలాగే 60సం॥లు పైబడిన కౌలురైతులకు నెలకు రూ.5వేలు ఫించన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఇబ్రహీం, సలాంసాబ్, హిమహిత్, మల్లికార్జున, రుద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ రూ.56లక్షలకు వేలంపాట



**ఆస్పరి, ఆగస్టు 30, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో బుధవారం నిర్వహించిన కూరగాయల మార్కెట్ వేలంపాట హోరాహోరీగా సాగింది. జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు పత్తికొండ డిఎల్‌పిఓ ప్రకాష్‌నాయుడు ఆధ్వర్యంలో సర్పంచ్ మూలింటి రాధమ్మ అధ్యక్షతన ఈ కూరగాయల మార్కెట్ వేలంపాటను నిర్వహించారు. ఈ వేలంపాటలో మొత్తం 5మంది పాటదారులు పాల్గొనగా వైసిపి మద్దతుదారుడు బొల్లూరు ఆంజనేయులు రూ.56,01,000లకు పాటపాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ ప్రకాష్‌నాయుడు, జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్రలు మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయతీ తీర్మాణం మేరకు కూరగాయల మార్కెట్ వేలం పాటలో వచ్చిన నగదులో 25శాతం అనగా ఊరు వాకిలి నిర్మాణం కోసం రూ.14లక్షలు కేటాయిస్తున్నామని తెలిపారు. మిగిలిన నగదు రూ.42,01,000లు పంచాయతీకి జమచేస్తామన్నారు. గతంలో కంటే ఈ ఏడాది గ్రామ పంచాయతీకి రూ.91వేలు అదనంగా ఆదాయం సమకూరినట్లు వారు తెలిపారు. గ్రామ పంచాయతీ నిబంధనల మేరకే వేలంపాటను దక్కించుకున్న కాంట్రాక్టర్ నడుచుకోవాలన్నారు. ఈ వేలంపాటలో వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు. ఈ వేలంపాటలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణానికి పూజ చేసిన వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండం శేషిరెడ్డి



**బనగానపల్లె, ఆగస్టు30, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో శింగారపు అనంతమ్మ ఇంటి నుండి రామాయణం శ్రీనివాసులు ఇంటి వరకు డీఎంఎఫ్ నిధులు రూ.15లక్షలతో చేపట్టనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణానికి వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండం శేషిరెడ్డి బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ బాటలో నడిపిస్తున్నారని దీంతో మిగతా రాష్ట్రాలు మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకునేందుకు మనమంతా కృషి చేయాలని ఆయన తెలిపారు. అదే విధంగా బనగానపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ దస్తగిరి, వైసీపీ నాయకులు ఎం.భూపాల్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ వెంకటసుబ్బారెడ్డి, కాటసాని పుల్లారెడ్డి, సచివాలయ కన్వీనర్ వడ్డె వెంకటేష్, యూనియన్ బ్యాంకు క్యాషియర్ మధు, నాగేంద్ర, గేట్ రాజు, గురువయ్య, టీఏ శివప్రసాద్, సుబ్రహ్మణ్యం, కాంట్రాక్టర్ తిమ్మాపురం అల్లె సురేష్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం సమరభేరి



**ఆలూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 30నుండి సెప్టెంబరు 4వ తేదీ వరకు సిపిఎం ఆధ్వర్యంలో సమరభేరి నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ తెలిపారు. బుధవారం ఆలూరులో అంబేద్కర్ సర్కిల్‌లో స్థానిక నాయకులతో కలిసి సిపిఎం సమరభేరి గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ పెంచిన విద్యుత్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, నిరుద్యోగాన్ని నిర్మూలించాలని చేపడుతున్న సమరభేరిలో ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తాలుక నాయకులు కెపి నారాయణస్వామి, మండల నాయకులు ఈరన్న, తిమ్మప్ప, మైనా, అబ్దుల్లా, పరమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ కంటే అత్యంత ప్రమాదకరమైంది జీపీఎస్....



**గడివేముల, ఆగష్టు30, ప్రభాతవార్త ;** ప్రస్తుతం అమలులో ఉన్న సీపీఎస్ విధానం కంటే అత్యంత ప్రమాదకరమైనది జీపీఎస్ అని ఎట్టి పరిస్థితుల్లో జీపీఎసను అంగీకరించే ప్రసక్తే లేదని ఏపీటీఎఫ రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠవాలలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళారం అమరావతి సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉప సంఘం సమావేశాన్ని ఏపీటీఎఫ్ బహిష్కరించిందని ఆయన చెప్పారు. జీపీఎస్ ముసాయిదాను బయట పెట్టకుండా, ఆర్డినెన్స్‌లో ఏముందో ఉపాధ్యా, ఉద్యోగ సంఘాలకు చెప్పకుండా ఏకపక్షంగా అమలు చేయడం దుర్మార్గమైన చర్య అని చెప్పారు. జీపీఎస్ దేశానికి ఆదర్శమని, ఇతర రాష్ట్రాలు కాపీ కొడతాయని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటుందని, అయితే సీపీఎస్ కంటే దుర్మార్గమైన విధానాలు జీపీఎస్‌లో ఉన్నాయన్నారు. దీంతో ఉపాధ్యాయ, ఉద్యోగ జీవితాలు దుర్భరమవుతాయన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన సీపీఎస్ ఉద్యోగ సంఘాలు విజయవాడ ధర్నా చౌక్‌లో చేపట్టిన వై నాట్ ఓపీఎస్ అనే కార్యక్రమానికి ఫ్యాప్టో సభ్య సంఘాలు మద్దతు ఇస్తున్నాయని, కావునా ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ నాయకులు ఎస్.నాగయ్య, టి.లక్ష్మణ్‌కుమార్, జి.వెంకటేశ్వర్లు, ఎల్.బాలస్వామి, జి.శ్రీరాములు, మారెన్న, ఉపాధ్యాయులు రామకృష్ణయ్య, చంద్రావతి, పుష్పకుమారి, లక్ష్మిదేవి, శేఖర్, శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారక రామరావు కారణజన్ముడు

**నంద్యాల సిటి, ఆగష్టు 30, ప్రభాతవార్త:** నందమూరి తారక రామరావు సినిమారంగంలో అటు రాజకీయ రంగంలో ఒక వెలుగు వెలిగి యుగపురుషునిగా నిలిచారని నంద్యాల పట్టణ టిడిపి నాయకులు మండ్ల గుర్రప్ప పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసినవిలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం నందమూరి తారకరామరావును యుగపురుషునిగా భావించి రూ.100ల నాణెం విడుదల చేయడం ప్రపంచంలోని నలుమూలల వున్న తెలుగువారందరికి సంతోషాన్ని కలిగించిందన్నారు. నందమూరి కుటుంబ సభ్యుల అధ్వర్యంలో భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్ము ఎన్‌టిఆర్ ప్రతిమతో ఉన్న వందరూపాయల నాణేం విడుదల చేసి ఆయన శతజయంతి ఉత్సవాలకు ఒక గుర్తింపు నిచ్చారని తెలిపారు. ఇలా కేంద్ర ప్రభుత్వమే ఎన్‌టిఆర్‌ను గుర్తించినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎన్‌టిఆర్ పేరు ప్రజల మనస్సుల్లో లేకుండచేసే కుట్ర జరుగుతుందన్నారు. ఇందుకు ఉదాహరణగా ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ఎన్‌టిఆర్ యూనివర్శిటి పేరును తీసివేయడం రాష్ట్ర ప్రజలను కలిచివేసిందన్నారు.

## పైకప్పుకోసం నోచుకోని మార్కెట్ యార్డు గోడౌన్-70లక్షలు వృదా?

**రైతు బంధుకూడా పోయే మరి ఎవరి కోసం ఈ నిర్మాణాలు?**

**కోవెలకుంట్ల, ఆగష్టు 30, ప్రభాతవార్త :** మార్కెట్ యాడు అంటే రైతుల కోసం రైతుల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేశారు అయితే నేడు అ యార్డులు రైతులకు పెద్దగా ఉపయోగము కలించే స్థాయిలో లేదు. ఇలాంటి సమయంలో లక్షలు ఖర్చు చేసి యాడు నందో గోడౌన్‌ల నిర్మాణము ఎవరి సౌలభ్యము కోసం చేస్తున్నారో అర్థము కావడము లేదనే అరోపనులు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మార్కెట్ యాడుల యందు గతంలో రైతుల ఎంతో మేలు చేసేవారు చాలా చోట్ల రైతులు పండించిన పంటలను గోడౌన్‌ల్లో దాచి వారికి రైతు బందు పథకము కింద రూణాలు ఇందించి చేయూత ఇస్తే వారు .కాని గత నాల్గు సంవత్సరాలుగా ప్రభుత్వం రైతు బందు పథకము పూర్తిగా రద్దు చేసిందని మార్కెటింగ్ శాఖ ఉన్నతాదికారులు అంటున్నారు. రైతులు ఎలాంటి ప్రయోజనము లేదు కాని విరివిరిగా యాడు లయందు భవనాలు, గోడౌన్ నిర్మాణాలు జరుగుతున్నాయి అలాంటిదే కోవెలకుంట్ల మార్కెట్ యాడు నందు చోటు చేసుకుంటుంది. అందులో బాగంగా రెండు గోడౌన్‌లు దాదాపు 1.5కోట్ల దాక ఖర్చు అయి ఉంటుందని తెలిసింది?. అందులో ఒకటి నిర్మాణము పూర్తి అయింది. కాని నిర్మాణ సమయంలో అవగాహణ లోపమో లేక ఇతర కారణాల్లో తెలియదు కాని అది వృదాగా ఉంది. అలాగే మరో గోడౌన్ దాదాపు రూ 70లక్షల ఖర్చు చేశారు కాని పైకప్పుకు కూడా నోచుకోలేదు. ఎవరిక ఉపయోగము లేని వీటిని ఎవరి కోసం ఎందు కోసం నిర్మాణాలు చేస్తున్నారనే అరోపనులు ఉన్నాయి.

## అడివప్పగౌడ్ సమ్మర్ స్టోరేజ్ వద్ద సెల్ఫీ ఛాలెంజ్ విసరడం హాస్యాస్పదంగా ఉంది



**కౌతాళం, ఆగష్టు30, ప్రభాతవార్త ;** టీడీపీ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి అడివప్పగౌడ్ హాల్వీ సమ్మర్ స్టోరేజు వద్ద నిల్చొని సెల్ఫీ ఛాలెంజ్ విసరడం హాస్యాస్పదంగా ఉందని వైఎస్సార్‌సీపీ నాయకులు, కో-ఆప్షన్ మెంబర్ మాబుసాబ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 16 గ్రామాల్లోని 40 వేల మంద్పిరరజలకు రూ.10 కోట్లతో 30 ఎకరాల్లో సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు నిర్మాణం చేపట్టామని గొప్పలు చెప్పుకుంటున్న గత పాలకులు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు అదనంగా ఇంకో పైపులైన్, మోటార్ ఏర్పాటు చేయాలన్న కనీస ఇంకిత జ్ఞానం లేకుండా పోయిందన్నారు. నేడు నిర్మాణం చేపట్టి ఆ తప్పిదాన్ని అధికార పక్షంపై నెట్టి లబ్ధి పొందాలనుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. గత నాలుగేళ్లుగా 16 గ్రామాల ప్రజలకు కుళాయిల ద్వారా మంచినీరు అందించడంలేదని ప్రతిపక్ష నాయకులు విమర్శించడం మంచి పద్ధతి కాదన్నారు. కుళాయిల ద్వారా మంచినీటిన అందించలేదని రుజువు చేస్తే రాజకీయ సన్యాసం తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. మీరు సిద్ధమేనా అని ప్రశ్నించారు. ప్రజలు అభివృద్ధివైపే ఉన్నారని, మరోసారి వైసీపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## రూ.2,120కోట్ల రుణాల పంపిణీ



**చాగలమర్రి, ఆగస్టు30, ప్రభాతవార్త:** నంద్యాల రీజనల్ పరిధిలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రూ.2,120కోట్లు రుణాలు వ్యవసాయానికి, పొదుపు గ్రూపులకు, చిన్నతరహా పరిశ్రమలకు మంజూరు చేసి పంపిణీ చేశామని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్ నవీన్ కుమార్ తెలిపారు. త్రైమాసిక తనిఖీలో భాగంగా బుధవారం స్థానిక ఏపీజీబీ శాఖ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా రీజనల్ పరిధిలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు 60శాఖలు ఉండగా మొత్తం రూ.2,260కోట్ల టర్నోవర్, రూ.2,103 డిపాజిట్ల రూపంలో సేకరించడం జరిగిందన్నారు. బ్యాంకులో డిపాజిట్ చేసిన డిపాజిటర్లకు 7.8శాతం వడ్డీ చెల్లిస్తుందన్నారు. అన్ని బ్యాంకులు మాదిరిగానే ఏపీజీబీ కూడా రైతులకు వ్యవసాయ రుణాలు, విద్యార్థులకు స్థానిక, అంతర్జాతీయ విద్యకు సంబంధించి రూ.20 లక్షల నుంచి రూ.35లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. మంచి మెరిట్ సాధించిన విద్యార్థులు ఈ అవకాశానికి అర్హులన్నారు. వారు రుణం పొందిన తరువాత నాలుగు సంవత్సరాల వరకు బ్యాంకుకు ఏమి కట్టనక్కర్లేదని వారు వృత్తిలో చేరిన తరువాత బ్యాంకు డబ్బులు చెల్లించవచ్చన్నారు. ఏపీజీబీ కూడా ఎస్‌బీఐ బ్యాంకు మాదిరిగానే నెట్ బ్యాంకింగ్, యూపీఐ, ఫోన్‌పే, డెబిట్‌కార్డు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రవికిషోర్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేష్, సిబ్బంది పాండే, ఎంఈవో అనురాధ, ప్రధానోపాధ్యాయుడు కోటయ్య, ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, రవీంద్రారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శిగా ముడియాల జయచంద్రారెడ్డి



**అవుకు, ఆగస్టు30, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డిని నియమించినట్లు బుధవారం తెలియ జేశారు. ఈ సందర్భంగా ముడియాల జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. గత 30ఏళ్లగా ఉమ్మడి కర్నూలు జిల్లా రాజకీయాలల్లో ముఖ్యభూమిక పోషించినందుకు పార్టీలో అంకితభావంతో పనిచేసినందుకు వైఎస్సార్‌సీపీ పెద్దలు తన సేవలను గుర్తించి ఈ పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తనకు సహకరించిన సీనియర్ నాయకులు పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి మరియు బనగానపల్లె శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి, చల్లా కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాల్లో వైసీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని అందుకు జిల్లా నాయకులతో, కార్యకర్తలతో సమన్వయం చేసుకుని ముందుకు సాగుతానని ఆయన తెలియజేశారు.

## ఉపాధిహామీలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు



**బేతంచెర్ల, ఆగస్టు30, ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల్లో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని ఉపాధిహామీ పథకం అంబుడ్స్ పర్సన్ సురేంద్ర కుమార్ హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని ఎంబాయి, శంకరాపురం గ్రామాల్లో ఉపాధిహామీ పథకం కింద మొక్కలు నాటుకుంటున్న పొలాలను ఆయన పరిశీలించారు. అనంతరం రైతులతో ఆయన మాట్లాడుతూ సక్రమంగా మొక్కలను నాటి పెంచుకుంటే మూడు సంవత్సరాల వరకు వాటి నిర్వహణ ఖర్చులు, నీటి వసతిని ఉపాధిహామీ పథకం ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు. అనంతరం పట్టణంలోని ఎంపిడివో సమావేశ భవనంలో ఆయన ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పని అడిగిన ప్రతిఒక్కరికి పని కల్పించాల్సిన బాధ్యత మీదేనన్నారు. అలాగే ప్రతి కూలీకి రూ.272ల దినసరి వేతనం తగ్గకుండా చూడాలని సూచించారు. వీటితోపాటు అన్ని రకాలుగా పనుల్లో అవకతవకలు లేకుండా చూసుకోవాలని ఏదైనా మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతోపాటు ఏపీవో శేషన్న, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ఉన్నారు.

## బిజెపి పార్టీలో చేరడం అవాస్తావం - మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు



**ఆత్మకూరు ఆగష్టు30, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీని వీడి బిజెపి పార్టీలో చేరుతున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయాని నంద్యాల పార్లమెంట్ శ్రీశైలం నియోజకవర్గం మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి ప్రస్తుతం పాణ్యం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీగా పనిచేస్తున్నట్లు చెప్పారు. బుదవారం పట్టణంలోని గీతా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు మాట్లాడుతూ బిజెపి పార్టీలో చేరుతున్నట్లు జాతీయ అధ్యక్షులు నడ్డా ఆధ్వర్యంలో కలసి ఉన్నట్లు ఇతరుల పోటోలతో నన్ను పోలుస్తూ బిజెపి చేరుతున్నారని ఆరోపణలు చేయడం సరైంది కాదని తెలిపారు. నాకు టిడిపి పార్టీలో టికెట్ వచ్చిన రాక పోయిన చంద్రబాబునాయుడు గెలుపు కోసం నేను పనిచేస్తానన్ని మీడియా సమక్షంలో వివరించారు. బిజెపి అధ్యక్షులు నడ్డాతో కలసి పోటోలు వైరల్ చేసిన ఈ సంఘటనపై సైబర్ క్రైమ్ క్రింద కేసు నమోదు చేయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడైన జరగవచ్చని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్పులతో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని తెలిపారు. రాబోయో ఎన్నికలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని గుర్తు చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి రాజకీయం చేస్తున్న నాకు కొందరు దొంగ తిరుగుడు రాజకీయాలు చేయడం సరైంది కాదని మాజీ న్యాయశాఖ మంత్రి మీడియా ముందు వాపోయారు. ఈ సమావేశంలో నూర్‌మహ్మద్, వెలుగోడు విజయబాస్కర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## షాధిఖానా నిర్మాణపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



**వెలుగోడు,ఆగష్టు 30,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న షాదిఖానా పనులను శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పనులు నాణ్యతతో ఉండాలని, సాధ్యమైనంత తొందరగా పనులు పూర్తి చేసి ప్రజలకు షాదిఖానాను అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో షాదిఖానా అధ్యక్షులు మొహమ్మద్‌ఖాన్, యం.పి.పి.లాలం రమేష్, సర్పంచ్ వేల్పుల జైపాల్, వైకాపా నాయకులు అంబాల ప్రభాకరరెడ్డి, ఇలియాస్‌ఖాన్, సుబ్బారెడ్డి, గోవిందు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అలసత్వం వద్దు

:-సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**మంత్రాలయం,ఆగష్టు 30,ప్రభాతవార్త:** శ్రీ రాఘవేంద్ర స్వామి ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు అలసత్వం వహించరాదని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. బుధవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు కనీస సౌకర్యాలైన తాగునీరు, పరిశుభ్రత, వైద్య సౌకర్యం తదితర సేవలను కల్పించాలన్నారు. అదేవిధంగా గవర్నర్ ఉత్సవాల్లో పాల్గొంటున్నందున అధికారులు అందరూ అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ మణిమంజరి, డిటి రాఘవేంద్ర, ఈఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇంటిపత్రాలు పంపిణీ



**తుగ్గలి,ఆగష్టు 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగనేనిదొడ్డి గ్రామానికి చెందిన లబ్దిదారులకు బుధవారం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం కింద ఎమ్మెల్యే శ్రీదేవమ్మ చేతుల మీదుగా ఇంటి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ పథకం వల్ల గ్రామాల్లో ఉండే ప్రజలకు ధృవపత్రం శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, విఆర్ఓ భార్గవ్, స్థానిక వైసిపి నాయకులు గిడ్డయ్య, రామాంజనేయులు పాల్గొన్నారు.

## సోదరి అన్నపై తనకున్న అనురాగాన్ని రాఖీ రూపంలో కట్టుతుంది..



అలాంటి సోదరిని సంరక్షించాల్సి
బాధ్యత ప్రతి సోదరుడిపై ఉంది..
చెల్లెలుకు రక్షణగా నిలువాల్సిన అవసరం
అన్నలకు ఉంది..నేడు రాఖీ పండుగ..
రాఖీ-రక్షణ..అన్నా చెల్లెల్ల బంధం..
కుటుంబానికి చందం..
ఆటపాటల రాగాను బంధం..ప్రసరించాలి ప్రతి
ఇంట..ఇద్దరి మధ్యన అనుబంధం..ఉండాలి నిత్యం
ప్రతి చోట..సోదరీ సోదర ప్రేమానుబంధం..మంచి
మనుసుల మమతాను బంధం..కలిసుండాలి
కలకాలం..ఆనంద సాగర ఆప్యాత
బంధం..విస్తరించాలి ప్రపంచానికి..సౌభ్రాతృత్వంతో
జీవిస్తూ..భవిషత్తుకు వెలుగుగా మారాలి..అందుకే
రాఖీ బంధం..కావాలి ఎప్పటికి రక్షా బంధం..అందరి
మధ్యన స్నేహానుబంధం..వయో పరిమితులు దాటి
నీకు నేను రక్షా అంటూ నీవు నాకు రక్షా
అంటూ..రక్షా బంధనం
చుట్టేస్తూ..ఇద్దరమొకటై..దేశానికొదాం రక్షణా..

కొమ్మురామన్న, కోసిగి, ప్రభాతవార్త

# రాష్ట్రానికి రక్ష జగనన్న

### -పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి,ఆగస్టు30,ప్రభాతవార్త :** రాష్ట్రానికి రక్ష జగనన్న అని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మేనమామగా అమితంగా ప్రేమించే విద్యార్థినీలు రక్షాబంధన్ (రాఖీ పర్వదినం)ను పురస్కరించుకొని బుధవారం వినూత్నంగా ప్రదర్శన చేశారు. రంగు రంగుల ముగ్గులు వేసి రాష్ట్రానికి రక్ష జగనన్న అంటూ రంగులతో రాశారు. వెల్దుర్తి బాలుర ఉన్నతపాఠశాల క్రీడీ మైదానంలో వెల్దుర్తి బాలికల ఉన్నతపాఠశాల, కెజిబివి, జ్యోతిబాపూలే, గురుకుల పాఠశాలలకు చెందిన విద్యార్థినీలు రాఖీ ఆకారంలో ఏర్పడి ముఖ్యమంత్రి జగనన్నపై తమకున్న ప్రేమను, కృతజ్ఞతను చాటుకున్నారు. రాష్ట్రానికి రక్ష జగనన్న అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవికి విద్యార్థినీలు పూలతో స్వాగతం పలికారు. విద్యార్థినీల ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాకుసుమాలు జగనన్నలో ఓ సంరక్షకుడిని చూసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మగుండం మాజీ ఛైర్మెన్ బొమ్మన సుబ్బారెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, వెల్దుర్తి సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, వైస్ ఎంపిపి రంగడు, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఇఓఆర్డీ నరసింహులు, వైకెపి ఏపిఎం చంద్రశేఖర్, గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు, వైకాపా నాయకులు వెంకట్‌నాయుడు, జి.యస్.ఆరిఫ్, రాధాక్రిష్ణారెడ్డి, శ్రీరాంరెడ్డి, నర్సాపురం క్రిష్ణారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, కమలాకర్, వైకెపి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**--మహిళల ఆర్థికాభివృద్ధే జగనన్న ధ్యేయం-పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి...**

మహిళల ఆర్థికాభివృద్ధే జగనన్న ధ్యేయం అని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి వైకెపి కార్యాలయంలో బుధవారం వైకెపి ఏపిఎం చంద్రశేఖర్ అధ్యక్షతన చేపట్టిన పెరటికోళ్ల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా ప్రారంభించారు. మహిళలకు జీవనోపాధుల కల్పనలో భాగంగా వెల్దుర్తి మండలానికి 100 యూనిట్లు, క్రిష్ణగిరి మండలానికి 50 యూనిట్లు లబ్దిదారులకు ఎమ్మెల్యేచే అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ ఒక్కో పెరటి కోళ్ల యూనిట్ ధర రూ.3,150 ప్రతి బాక్స్‌లో ఒక్కో యూనిట్‌కు 8 పెట్టలు, 3 పుంజులు, మందుల కిట్ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, వైకాపా నాయకులు, వైకెపి సిసిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దస్తావేజు లేఖర్లు తిరుగుబాటు బావుటా..



**కోసిగి, ఆగష్టు 30, ప్రభాతవార్త :** రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద రిజిస్ట్రేషన్‌లు రాయించుకునే వారికి, రాసిచ్చే వారికి మధ్యవర్తిత్వం వహించే దస్తావేజు లేఖర్లను పక్కన పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలో భావించింది.. అయితే అది సాధ్యం కాకపోయే సరికి సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు తెర లేపింది.. కొంత మేర ఈ లేఖర్ల వ్యవస్థకు అడ్డుకట్ట అని భావించింది.. అయినా వీరు లేకుండా ఇది నడవడం చాలా కష్టం.. దీనికి శాశ్వతంగా ఫుల్‌స్టాప్ పెట్టాలని ప్రభుత్వం కార్డు ప్రైమ్ 2.0 రిజిస్ట్రేషన్‌ను సెప్టెంబరు నెల నుంచి ప్రారంభిస్తోంది.. పూర్తిగా తాము ఉపాధి కోల్పోతామని భావించిన దస్తావేజు లేఖర్లు ప్రభుత్వ విధానంపై తిరుగుబాటు బావుటా ఎగురవేసారు.. దీంతో బుధవారం, గురువారం రెండు రోజుల పాటు పెన్‌డౌన్ చేపట్టాలని నిర్ణయించుకున్నారు.. ఇందులో భాగంగా బుధవారం కోసిగిలోని స్థానిక రిజిస్ట్రార్ కార్యాలయం ముందు కోసిగి మండల దస్తావేజు లేఖర్లు నిరసన చేపట్టారు.. తాము చేపట్టిన ఆందోళన ప్రభుత్వానికి తెలియజేయాలని వీరు భావిస్తున్నారు.. విషయాన్ని పరిశీలిస్తే కార్డు ప్రైమ్ 2.0 రిజిస్ట్రేషన్ ప్రక్రియ అసలు ఏమిటీ.. దీని వలన లేఖర్లకు ఏమైనా ప్రమాదం ఉందా లేక ఈ వ్యవస్థ పూర్తిగా తుడిచి పెట్టుకుని పోతుందా తదితర విషయాలను పరిశీలిస్తే.. ప్రైమ్ అనే వెబ్ ద్వారా మెయిల్ లాగిన్ అయి దస్తావేజు డేటా ఎంట్రీ చేసి సబ్మిట్ చేస్తే ఆ దస్తావేజు సంబందిత రిజిస్ట్రార్ కార్యాలయానికి సబ్మిట్ అవుతుంది.. డేటా ఎంట్రీ ప్రకారం కొనుగోలుదారు, అమ్మకం దార్లుతో పాటు మరో ఇద్దరు సాక్షులు వారి వారి ఆధార్ కార్డులు, లింక్ దస్తావేజులు తీసుకుని సబ్ రిజిస్ట్రార్‌ను కలిస్తే సబ్ రిజిస్ట్రార్ వచ్చిన వారి ఆధార్‌కార్డులు లింక్ దస్తావేజులు పరిశీలించి రిజిస్ట్రార్ పార్టీలచే సాక్షులచే ఈకేవైసి చేసి కంప్యూటర్ సంతకం ప్రక్రియ పూర్తి చేసి డాక్యుమెంట్‌గా లాగిన్ అయిన మెయిల్ ఐడికి మెయిల్ రూపంలో వస్తుంది.. ఈ ప్రక్రియలో దస్తావేజు లేఖరి పని కానీ లేఖరి సంతకం కానీ స్టాంప్ పని కానీ ఉండదు.. కార్డు 2.0 అంటే దస్తావేజు లేఖర్ల సమాధికి పునాది అని పూర్తిగా అర్థం.. సెప్టెంబరు లోగా మొత్తం రాష్ట్రంలో పూర్తిగా ప్రైమ్ 2.0 అమల్లోకొస్తుంది.. డిజిటల్ సంతకం అన్నింటికి సరిపోతుంది.. అన్ని విషయాలు ఆలోచించే ఇది ప్రవేశపెట్టినట్లు తెలుపుతున్నారు.. ఈ ప్రక్రియకు లేఖర్లు అవసరం లేదు.. వారి గురించి ఏమీ చేయలేం అని ఉన్నతాధికారులు చెబుతున్నారు..

డిజిటల్ డాక్యుమెంట్ విధానానికి నిరసనగా పెన్‌డౌన్:- రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ 2.0 విధానం ద్వారా డిజిటల్ డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేసుకునే పద్దతికి నిరసనగా కోసిగిలోని దస్తావేజు లేఖర్లు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.. ఈ సందర్భంగా దస్తావేజు సీనియర్ లేఖర్లు నరసింహస్వామి, వెంకటేశ్వర్లు, జేరుబండ నరసింహులు, రాఘవులు మాట్లాడుతూ భూముల రిజిస్ట్రేషన్‌కు సంబందించి కార్డు ప్రైమ్ 2.0 విధానాన్ని ప్రభుత్వం అమలు చేయటానికి పూనుకున్నదని, దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు.. ముఖ్యంగా డౌన్‌లోడ్ చేసుకున్న డిజిటల్ దస్తావేజులతో న్యాయపరమైన చిక్కులు వచ్చే అవకాశం ఉందన్నారు.. అంతేకాక ఈ విధానం వల్ల ఎప్పటి నుంచో దస్తావేజు లేఖర్లుగా పనిచేస్తూ దానిపై ఆధారపడి జీవించే పలు కుటుంబాలు వీధిన పడటమే కాక, పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేసారు.. ఎన్నో కుటుంబాలు జీవన ఆధారం కోల్పోతాయని ప్రజలు, దస్తావేజు లేఖర్లు, డీటిపీ ఆపరేటర్లు, స్టాంప్ వెండర్లు కష్టాల పాలవుతారని వివరించారు.. అందుకే ప్రభుత్వం దిగి వచ్చేదాకా తాము పెన్‌డౌన్ చేస్తున్నట్లు ప్రకటించారు.. అనంతరం రిజిస్ట్రార్ సిబ్బంది రమేష్‌కు వినతి పత్రం అందించారు.. ఈ నిరసన కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు, స్టాంప్‌వెండర్లు, తదితరులు పాల్గొన్నారు..

### ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్న
## జగనన్నను ప్రజలు ఆశీర్వధించాలి



**పగిడ్యాల, ఆగస్ట 30,ప్రభాతవార్త :** ప్రజాసంక్షేమం కోసం పాటుడుతున్న రాష్ట్రముఖ్యమంత్రి జగనన్నను ప్రజలు ఆశీర్వధించాలనీ ఎంఎల్‌ఏ తొగురు ఆర్థర్ అన్నారు. పగిడ్యాల గ్రామపంచాయతీ పరిధిలోనసచివాలయం -2లో బుధవారం గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్‌ఏ తొగురు ఆర్థర్ పాల్గొన్నారు. వీదుల్లో పర్యటించిన ఎంఎల్‌ఏ ప్రభుత్వం నుంచి ఒక్కొక్కకుటుంబానికి ఎంత లబ్ధిపొందారు అందుకు సంబంధించిన పత్రాలను అందించారు. ఈసందర్భంగా ఎస్సీ కాలనీలో వెంకటేశ్వర్లు ఇంటి ఎదుట ఉన్నసందులో సిసిరోడ్డువేయాలనీ కాలనీవాసులు కోరారు. ప్రతిపాధనలు పంపమనీ ఎంఎల్‌ఏ పిఆర్ ఎఈ వెంకటేశ్వర్లును ఆదేశించగా గతంలో 72మీటర్ల సిసిరోడ్డుకు సంబంధించి ప్రతిపాధనలు పంపామనీ అయినా ఇంతవరకు అనుమతిరాలేదనీ సమాధానం ఇచ్చారు. నీటికొళ్ళాయిల కోసం డిపాజిట్ నిమిత్తం రూ. 2000లు పంచాయతీకార్యదర్శి వసూలు చేశారనీ, అయితే ఆయన ఇచ్చిన రసీదులో మాత్రం విరాళంగా వుందనీ ఎంఎల్‌ఏ దృష్టికితెచ్చారు. స్పందించిన ఎంఎల్‌ఏ విరాళం అంటేఏమిటి వినాయక చవితికి విరాళం ఇచ్చారా ! విరాళం నచ్చుతే ఇస్తారులేకుంటే ఇవ్వరు కానీ కొళాయి కనెక్షన్ కోసం డిపాజిట్ తీసుకుని రసీదులో మాత్రం విరాళం రాసిఇవ్వడమేమిటనీ పిఎస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విరాళం గురించి నేను జిల్లా కలెక్టర్ దృష్టికితీసుకెళ్లాననీ పిఎస్‌పై అసహనం వ్యక్తం చేశారు. ప్రజలు ఏమైనా సమస్యలు వుంటే తమ దృష్టికితెస్తే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటాననీ ఎంఎల్‌ఏ తొగురు ఆర్థర్ అన్నారు. ఈ కార్యక్రమలో రాష్ట్రహౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డిగారి రమాదేవి, ఇన్‌చార్జ్ తహశీల్దార్ ప్రకాష్‌బాబు, మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్, మండల విస్తరణాధికారి నాగేంద్రయ్య, పిఆర్ ఎఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ శివకుమార్, ట్రాన్స్‌కో ఎఈ క్రాంతికుమార్, ఎపిఓ మద్దిలేటి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శేషమ్మ, విఆర్ఓ నాగన్న, జిల్లా ఎస్సీఎస్ అధ్యక్షుడు సగినేల వెంకటరమణ, వైకాపా నాయకులు యర్రం వెంకటరెడ్డి, తెలుగు వెంకటేశ్వర్లు, గంగిరెడ్డిగారి చిట్టిరెడ్డి, పండుగ జయరామిరెడ్డి, ఉదయకిరణ్‌రెడ్డి, జంబులయ్య, డాక్టర్ రాజు, కొణిదేల సింగిల్‌విండో ప్రసిడెంట్ ఉశేయ్య, నందికొట్కూరు రూరల్ సిఐ విజయభాస్కర్, ఎస్ఐ నాగార్జున సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ పండుగ



**కర్నూలు విద్య,ఆగష్టు 30, ప్రభాతవార్తః** రాఖీ పండుగను పురస్కరించుకొని స్థానిక మాధవ నగర్‌లోని నారాయణ పాఠశాలలో ఏజిఎం రమేష్ కుమార్ అదేశాలమేరకు బుధవారం ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్వర్యంలో రక్షా బంధన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రాంతాల వారిగా పిలుచుకునే వేడుక అన్నా చెల్లెళ్ళు లేదా అక్కాతమ్ముళ్ళ మధ్యప్రేమానురాగాలకు సూచకంగా సంబరాలు చేసుకుంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రేమకు సూచకంగా సోదరి కట్టె రాఖీ ప్రతిగా విద్యార్థులు అన్నా చెల్లెలుప్రేమను తెలుపుకున్నారు. రక్షణ బంధంగా అక్కా తమ్ముళ్ల జరుపుకునే మహోత్తరమైన పండుగ చెల్లి తమ అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటారని రాఖీ పండుగ జరుపుకుంటారని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ దుర్గా లక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ, రాధలు పాల్గొన్నారు.

# వచ్చేది టిడిపి ప్రభుత్వమే....



**నంద్యాల,ఆగష్టు 30, ప్రభాతవార్తః** రాబోయే రోజులన్ని మంచిరోజులని రైతన్న బాగుపడాలంటే టిడిపితోనే సాధ్యమని కలిసి కట్టుగా కృషిచేసి నంద్యాల జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు సీటు టిడిపి కైవసం చేసుకోవాలని అందుకు తగ్గ ప్రణాళికలు రూపొందించుకో వాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యువగళం నాయకుడు నారా లోకేష్ పిలుపునిచ్చారు. నంద్యాలకు చెందినయువ నాయకుడు, ప్రముఖ న్యాయవాది, మాజీ లీగల్‌సెల్ అధ్యక్షులు తాతిరెడ్డి తులసిరెడ్డి నారా లోకేష్‌ను కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు అంతా టిడిపిదే అని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల వల్ల ప్రజలు టిడిపి పట్ల అకర్శితులయ్యారని తెలిపారు. మీని మేనిఫెస్టో ద్వారా ప్రజల్లో మంచి స్పందన ఉందన్నారు. 40 సంవత్సరాల క్రితమే అడబిడ్డలకు అస్తిహక్కు, 30 సంవత్సరాల క్రితమే బాలికా శిశుసంరక్షణ పథకం, అడబిడ్డలకు ఆర్థిక స్వాతంత్ర్యం, డ్వాక్రా సంఘాలతో మహిలా సాధికారతో పాటు టిడిపి హయాంలో వచ్చాయన్నారు. ఆంధ్రకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు పరి శ్రమలు క్యూ కట్టాయని పేర్కొన్నారు. తెలుగు మహిళా ప్రపంచానికి మహాశక్తిగా చేసే బాధ్యత తీసుకుంటుందని పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలో కార్యకర్తలకు నాయకులు అండగా ఉండాలని టిడిపి ప్రభుత్వం వచ్చేంతవరకు ప్రజలను కంటికిరెప్పాలా కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక ఆదాలత్‌లో కేసులు రాజీ చేసుకోండి

**సెప్టెంబర్ 9న జరిగే లోక ఆదాలత్‌ను విజయవంతం చేద్దాం - ఎస్ఐ క్రిష్ణమూర్తి**



**ఆత్మకూరు ఆగష్టు30,ప్రభాతవార్త:** సెప్టెంబర్ 9వతేదిన జరిగే జాతీయ మెగా లోక ఆదాలత్‌లో రాజీ చేసుకునే విదంగా కేసులు పరిష్కారమార్గం చేసుకోవాలని ఆత్మకూరు ఎస్ఐ క్రిష్ణమూర్తి పేర్కొన్నారు. బుదవారం పోలీసు స్టేషన్‌లో మాట్లాడుతూ క్రిమినల్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, కుటుంబ తగదాలు, ఇతర కేసులను పరిష్కారం చేసుకునే విదంగా సుప్రీం కోర్టు ఆదేశాలతో పెద్ద ఎత్తున్న జాతీయ లోకా అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. చిన్న చిన్న తగదాలతో జరిగిన కేసులో రాజీ చేసుకునే విదంగా కక్షిదారులు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. డిఎస్పీ శ్రీనివాసరావు, ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, ఆదేశాలతో డివిజన్ పరిధిలో జాతీయ మెగా లోక ఆదాలత్‌లో రాజీ పడే విదంగా కేసులు పరిష్కార మార్గం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాని సెప్టెంబర్ 9వతేదిన ఆత్మకూరు కోర్టులో పెద్ద ఎత్తున్న జాతీయ మెగా లోకా ఆదాలత్ కార్యక్రమం విజయవంతం చేసుకునే విదంగా అని శాఖల అధికారులు ముందుకు రావాలని సూచించారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం -ఎమ్మెల్యే



**నంద్యాల క్రైం,ఆగష్టు 30, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు జగనన్న ప్రభుత్వం పనిచేస్తుందని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. బుధవారం నంద్యాల మున్సిపల్ పరిధిలోని 30 వార్డు ఎంఎస్ నగర్ నందు 142వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్నినిర్వహించారు. వార్డు ఇంచార్జీ రామచంద్రుడు, కౌన్సిలర్ లక్ష్మీదేవి అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఆ వార్డు వైసీపీ నాయకులు ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం పలికారు. అక్కడి ప్రజలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే తక్షణ పరిష్కారం చేయాలని అదేశించారు. రాష్ట్రముఖ్యమంత్రి ఎంతో దృడసంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం అశేష ప్రజాధరణ పొందుతుందని తెలిపారు. ప్రజల్లో జగనన్నపై కలిగిన నమ్మకం, భరోసాతో మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదం ప్రజల నుంచిపుట్టుక వచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి కోసం నాడు నేడు విద్యార్థుల కోసం అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, గోరుముద్ద వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులుతీసుకువచ్చామన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు 98 శాతం పైగా నేరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వార్డు వైసీపీ నాయకులు కృష్ణారెడ్డి, రామకృష్ణా, సత్తార్, షరీఫ్, తులసి, దివాకర్, రవిశంకర్, లోకేష్, మదు, చోటు, రాజేష్, వైసీపీ నాయకులు అదిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సాయిరాంరెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడప కార్యక్రమంలో



**కర్నూలు రూరల్.ఆగష్టు 30,ప్రభాతవార్త :** ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. బుధవారం కర్నూలు మండల పరిధిలోని దిన్నెదేవరపాడు గ్రామంలోని గ్రామ సచివాలయ పరిధిలో ఎంపిడిఓ అజాంఖాన్ ఆద్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప గడప కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సుధాకర్‌కు కర్నూలు మండల ఎంపిపి డి వెంకటేశ్వరమ్మతో పాటు మండల వైకాపా నాయకులు, మహిళలు, వాలంటరీలు, సచివాలయ సిబ్బంది పూలతో ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే సుధాకర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వార ప్రతి కుటుంబం ఎంత లబ్దిపొందారో వారికి వివరించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న పాలనలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. గ్రామంలో ఇంకా సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వారి సమస్యలు పరిష్కారం చేసి సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షుడు డి వాసు, జడ్‌పిటిసి ప్రసన్నకుమార్, హరినాథ్‌రెడ్డి, రవి, చంద్రశేఖర్, ఉల్చాల గ్రామ సర్పంచ్ విద్యాసాగర్, వైసిపి అభిమానులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి - భవిషత్తుకు గ్యారెంటీపై శిక్షణ కార్యక్రమం



**నందికొట్కూరు,ఆగష్టు 30,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ - భవిషత్‌కు గ్యారెంటీపై నందికొట్కూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బూత్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్, క్లస్టర్ కో-ఆర్డీనేటర్లు, పరిశీలకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో గౌరు మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళాల్సిన భాధ్యత మనపై ఉందన్నారు. మహాశక్తి తల్లికి వందనం పేరుతో ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒకొక్కరికి ఏడదికి రూ.15వేలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.15 వందలు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు ఆర్థిక సహాయం, ఇంటింటికి మంచినీరు పథకం, 20లక్షల మంది యువతకు ఉపాధి యువగళం నిధి నుంచి నెలకు రూ.3 వేలు, భృతి, పూర్ రిచ్ పథకం కింద పేదలను సంపన్నులను చేసే పి4, బీసిలకు రక్షణ చట్టం వీటిని ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకుడు దేవెళ్ళ మురళీ, మాజీ ఎం.పి.పి.వీరం ప్రసాద్‌రెడ్డి, బిసి సెల్ నాయకులు కడియం వేంకటేశ్వర్లు, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, గిరీశ్వర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి



**ఆత్మకూరు ఆగష్టు30,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నవ్యాంధ్రప్రదేశ్ మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర నేటితో 200ల రోజులు చేరుకున్న సందర్భంగా బుదవారం పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి నియోజకవర్గంలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి నారా లోకేష్‌తో కలసి పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌ఏ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ కార్యచరణ పెద్ద ఎత్తున్న ఉపందుకుంటుందని తెలిపారు. జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్టీ అభివృద్ది కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. తండ్రిని మించిన తనయుడుగా ఉంటూ రాష్ట్ర ప్రజలు ఎన్నలేని అభిమానంను యువగళం పేరుతో నారా లోకేష్ సంపాదించుకున్నారని గుర్తు చేశారు. ఎండ, వాన అనక రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన యువగళం కార్యక్రమానికి రాష్ట్రంలో ప్రజలు పెద్ద ఎత్తున్న ఆదర అభిమానులు చూపిస్తునా న్నరన్నారు. రాబోయో ఎన్నికలో రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం ప్రజల కష్టాలు సుఖలు తెలుసుకోని వారికి అండగా నిలబడడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈయన వెంటా టిడిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త యువనాయకులు యుగందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మత్తు పదార్థాల నివారణకు చర్యలు : ఇంఛార్జి కలెక్టర్ ఎన్.మౌర్య



**కర్నూలు, ఆగష్టు 30, ప్రభాతవార్త :** మత్తుపదార్థాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో మత్తుపదార్థాల నియంత్రణపై సెబ్ అదనపు ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, విద్యా శాఖ అధికారులను ఆదేశించారు..డిఈఓ వివరణ ఇస్తూ పాఠశాలలోని పిఈటి ల ద్వారా ప్రతి శనివారం విద్యార్థులకు వారికి అవగాహన తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. మెడికల్ షాపులలో డ్రగ్ కంటెంట్ ఉన్న మందులను డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ మేరకే అమ్మకాలు జరపాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు.. కర్నూలు రూరల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ వివరణ ఇస్తూ డ్రగ్ కంటెంట్ ఉన్న మందుల విక్రయం చేసేటప్పుడు ఒక ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేయడంతో పాటు వెటర్నరీ షాపులను కూడా తనిఖీ చేయడం జరుగుతుందని, గత సమావేశం నుంచి ఇప్పటి వరకు 40కి పైగా మెడికల్ షాపులను తనిఖీ చేయడం జరిగిందని డ్రగ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.. సంబంధిత తనిఖీ నివేదికను మరుసటి సమావేశంలో పొందుపరచాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. ఆర్టీసీ బస్సులలో మత్తు పదార్థాల రవాణా తనిఖీల పట్ల డ్రైవర్లకు, కండక్టర్లకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నామని ఆర్టీసీ ఆర్ఎం జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ నాగేశ్వరరావు, డిఎఫ్ఓ పి.శివశంకర్ రెడ్డి, సిఐ గుణశేఖర్ బాబు, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ లక్ష్మిదేవి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టరు ఎల్.భాస్కర్, కర్నూలు రూరల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ పర్వీన్, రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీధర్, ఆర్టీసీ ఆర్ఎం రామం, డిఈఓ రంగారెడ్డి, కార్మిక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.